**19.12.2025**

# ప్రత్రికా ప్రకటన

***సిపిఐ (మావోయిస్టు) పార్టీని వీడి తెలంగాణ పోలీసుల సమక్షంలో ఇరవై నాలుగు (24) ఆయుధాలతో సహా జన జీవన స్రవంతిలో కలిసిన నలభై ఒక్క (41) మంది అజ్ఞాత సిపిఐ (మావోయిస్టు) కేడర్లు.***

*****

- ఈ రోజు **(19.12.2025)** న, **దశాబ్దాలు పాటుగా** నిషేధిత సిపిఐ (మావోయిస్టు) పార్టీలో అజ్ఞాతంలో పనిచేసిన ఆరుగురు (06) PLGA Bn యొక్క కంపెనీ ప్లాటూన్ కమిటీ సభ్యులు / డివిజనల్ కమిటీ సభ్యులు (CyPCMs/DVCMs)తో సహా మొత్తం **నలభై ఒక (41) మంది** అజ్ఞాత మావోయిస్టులు, **ఒక (01) INSAAS LMG**, **మూడు (03) AK–47 రైఫిళ్లు**, **ఐదు (05) SLR రైఫిళ్లు**, **ఏడు (07) INSAAS రైఫిళ్లు**, **ఒక (01) BGL Gun**, **నాలుగు (04) .303 రైఫిళ్లు**, **ఒక (01) Single Shot Rifle** మరియు **రెండు (02) Air Guns** తో కలిపి మొత్తం **ఇరవై నాలుగు (24) ఆయుధాలతో** సహా సిపిఐ (మావోయిస్టు) పార్టీని వీడి తెలంగాణ రాష్ట్ర పోలీసు డైరెక్టర్ జనరల్ (DGP) గారి సమక్షంలో జన జీవన స్రవంతిలో కలవడం జరిగింది. వీరు **నలభై ఒక (41) మంది** వారి వద్ద ఉన్న ఆయుధాలతో సహా జన జీవన స్రవంతిలో కలవడం సిపిఐ (మావోయిస్టు) పార్టీకి తగిలిన ఒక పెద్ద ఎదురు దెబ్బగా భావించవచ్చు.
- ఇట్టి **నలభై ఒక (41)** మంది అజ్ఞాత సిపిఐ (మావోయిస్టు) కేడర్లు ఈ రోజు జన జీవన స్రవంతిలో కలవడం, సిపిఐ (మావోయిస్టు) పార్టీలో రోజు రోజుకు క్షీణిస్తున్న సంస్థాగత వైఫల్యం, క్యాడర్లలో మనోధైర్యం మరియు నాయకత్వం పైన లోపిస్తున్న విశ్వసనీయతను సూచిస్తోంది.

## *జన జీవన స్రవంతిలో కలిసిన అజ్ఞాత సిపిఐ (మావోయిస్టు) కేడర్ల వివరాలు:*

## I. People's Liberation Guerrilla Army (PLGA) Battalion (11 Cadres):

| Sl. No. | Name & Details | Rank | Photo |
|---|---|---|---|
| 1. | **మడకం మంగ,** s/o late పాండు, age: 28 yrs, n/o: జరపల్లి గ్రామం, పామెడ్ PS, బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం. Underground for 15 yrs | ***కంపెనీ ప్లాటూన్ కమిటీ సభ్యుడు(CYPCM), & ప్లాటూన్-3 కమాండర్,*** *PLGA బటాలియన్, Coy-1.* |  |
| 2. | ***తాటి గంగ,*** *s/o సోమడా, age: 26 yrs, n/o: పొట్టెమంగు గ్రామం, కిస్తారమ్ PS, సుక్మా జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం.* Underground for 07 yrs | ***ప్లాటూన్ పార్టీ కమిటీ సభ్యుడు (PPCM)/ACM,*** *కంపెనీ-1, ప్లాటూన్-3, PLGA బటాలియన్.* |  |
| 3. | ***కలుము సుక్కి,*** *w/o మోడియం సంతోష్, age: 26 yrs, n/o: రాసపల్లి గ్రామం, పామెడ్ PS, బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం.* underground for 19 yrs | ***ప్లాటూన్ పార్టీ కమిటీ సభ్యురాలు (PPCM)/ACM, A-Sec కమాండర్,*** *ప్లాటూన్-1, Coy-2, PLGA బటాలియన్.* |  |

| | | | |
|---|---|---|---|
| 4. | ***ఓయం జోగా,*** *s/o భీమా, age: 24 yrs, n/o: చిన్న బోడ్కెల్ గ్రామం, జేగర్‌గుండా PS, సుక్మా జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం.* | ***పార్టీ సభ్యుడు,*** *కంపెనీ-1, ప్లాటూన్-3, B-Sec సభ్యుడు* |  |
| 5. | ***కుంజం దేవా @ దిలీప్,*** *s/o మల్లా, age: 21yrs, n/o: పెద్దభట్టిగూడెం గ్రామం, తర్రెం PS, బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం.* | ***పార్టీ సభ్యుడు,*** *కంపెనీ-1, ప్లాటూన్-3, B-Sec సభ్యుడు* |  |
| 6. | ***కోవాసి గంగి,*** *d/o బుద్రా, age: 21 yrs, n/o: కోనిజెర గ్రామం, ఉసూర్ PS, బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం.* | ***పార్టీ సభ్యురాలు,*** *కంపెనీ-1, ప్లాటూన్-3, B-Sec సభ్యురాలు* |  |
| 7. | ***పూనెం జ్యోతి,*** *d/o late కన్నా, age: 22 yrs, n/o: ఎల్మగొండ గ్రామం, చింతగుప్పా PS, సుక్మా జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం.* | ***పార్టీ సభ్యురాలు,*** *కంపెనీ-1, ప్లాటూన్-3, A-Sec సభ్యురాలు* |  |
| 8. | ***మడకం జోగి,*** *d/o late గంగా, age: 21 yrs, n/o: ఎర్రపల్లి గ్రామం, పామెడ్ PS, బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం.* | ***పార్టీ సభ్యురాలు,*** *కంపెనీ-1, ప్లాటూన్-2, PLGA.* |  |
| 9. | ***మడ్కం సోనీ @ నందిని,*** *d/o ఉంగా, age 20 yrs, n/o పువ్వర్తి గ్రామం, జేగర్‌గుండా PS, బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం.* | ***పార్టీ సభ్యురాలు,*** *A-Sec, ప్లాటూన్-1, HQ Coy, PLGA బటాలియన్.* |  |
| 10. | ***డోడ్డి రామె @ మధుప్రియ,*** *d/o జోగా, age 20 yrs, n/o పువ్వర్తి గ్రామం, జేగర్‌గుండా PS, బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం.* | ***పార్టీ సభ్యురాలు,*** *A-Sec, ప్లాటూన్-1,* Coy-1, *PLGA బటాలియన్.* |  |
| 11. | ***పర్సం సుంబాడి @ సమితా,*** *d/o ఐతు, age 21 yrs, n/o ఇంగుమ్ గ్రామం, భైరంగఢ్ PS, బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం.* | ***పార్టీ సభ్యురాలు,*** *A-Sec, ప్లాటూన్-1,* HQ Coy, *PLGA బటాలియన్.* |  |

## II. Komaram Bheem Asifabad – Mancherial Divisional Committee (K-M DVC), Telangana State Committee (02 Cadres):

| Sl.No. | Name & Details | Rank | Photo |
|---|---|---|---|
| 12. | ***ఎర్రగొల్ల రవి @ సంతోష్ @ ప్రశాంత్ @ ప్రవీణ్ @ మహేష్,*** *s/o రామయ్య, age 40 yrs, n/o అరెపల్లి గ్రామం, కామారెడ్డి జిల్లా, తెలంగాణ రాష్ట్రం.* | **DVCM** & K-M DVC **కార్యదర్శి** Underground for 24 years. |  |
| 13. | ***కనికారపు ప్రభంజన్,*** *s/o లక్ష్మీ కాంతం, age 33 yrs, n/o జన్నారం, మంచిర్యాల జిల్లా.* | ***పార్టీ సభ్యుడు,*** *అర్బన్ ఏరియా మరియు పీడీఎస్‌లో సభ్యుడు* |  |

## III. 2nd Central Regional Command (CRC) Company of Telangana State Committee (05 Cadres):

| Sl. No. | Name & Details | Rank | Photo |
|---|---|---|---|
| 14. | ***కొర్సా లచ్చు @ ప్రశాంత్ @ యోగేష్,*** *s/o పండు, age 34 yrs, n/o పాడేధా గ్రామం, గంగలూరు PS, బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం.* Underground for 21 yrs | ***కంపెనీ ప్లాటూన్ కమిటీ సభ్యుడు(CYPCM/DCM), 2nd CRC company కమాండర్*** |  |

| | | | |
|---|---|---|---|
| 15. | ***వెట్టి మంగి @ సునీత,*** *d/o ముడల్, w/o లచ్చు @ ప్రశాంత్, age 24 yrs, n/o పొటంపల్లి గ్రామం, కిస్టారమ్ PS, సుక్మా జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం.*<br>Underground for 14 yrs | ***ప్లాటూన్ పార్టీ కమిటీ సభ్యురాలు (PPCM)/ACM,*** *B-Sec, ప్లాటూన్-4, 2nd CRC company* |  |
| 16. | ***మడకం సోమ్లూ @ రఘు,*** *s/o జోగ, age 24 yrs, n/o చిన్న బట్టిగుడెం గ్రామం, పామేడు PS, బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం.* | ***పార్టీ సభ్యుడు,***<br>*B-Sec, ప్లాటూన్-2, B-Sec సభ్యుడు*<br>*2nd CRC company* |  |
| 17. | ***సోడి సుక్కి,*** *d/o అడుమ, age 21 yrs, n/o బండార్ మాదర్ గ్రామం, బెజ్జి PS, సుక్మా జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం.* | ***పార్టీ సభ్యురాలు,***<br>*A-Sec, ప్లాటూన్-1, 2nd CRC company* |  |
| 18. | ***పునెం సుక్కి @ రాధిక,*** *d/o ఐతు, age 20 yrs, n/o పిడియా గ్రామం, మారగూడ, గంగలూరు PS, బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం.* | ***పార్టీ సభ్యురాలు,***<br>*B-Sec, ప్లాటూన్-2, 2nd CRC company* |  |

## IV. Cherla-Shabari Area Committee, Bhadradri Kothagudem-Alluri Seetha Rama Raju DVC of Telangana State Committee (04 Cadres):

| Sl.No. | Name & Details | Rank | Photo |
|---|---|---|---|
| 19. | ***హేమ్లా బుద్రి,*** *d/o late అడుమ, w/o ముసాకి మంగు, age: 25 yrs, n/o: గొండుపల్లి గ్రామం, జేగర్‌గుండా PS, సుక్మా జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం.* | ***ఏరియా కమిటీ సభ్యురాలు (ACM), చెర్ల LOS కమాండర్,*** *చెర్ల శబరి AC, BKASR డివిజనల్ కమిటీ, TSC* |  |
| 20. | ***ముసాకి మంగు,*** *s/o late దుడ్వా, age: 26 yrs, n/o: గుంజెపర్తి గ్రామం, ఊసూర్ PS, బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం.* | ***ఏరియా కమిటీ సభ్యుడు (ACM), మిలిషియా కమాండర్ ఇన్-చీఫ్,*** *చెర్ల శబరి AC, BKASR డివిజనల్ కమిటీ, TSC* |  |
| 21. | ***పునెం సమ్మయ్య @ మహేష్,*** *s/o , age 27 yrs, n/o ఊట్లపల్లి గ్రామం, ఎలిమిడి PS, బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం.* | ***పార్టీ సభ్యుడు,***<br>*చెర్ల ప్లాటూన్*<br>*BK-ASR డివిజనల్ కమిటీ, TSC* |  |
| 22. | ***వంజం లింగ @ రాజు,*** *s/o వంజం ఐత, age: 23 yrs, n/o: వేసలపాడు గ్రామం, కిష్టారమ్ PS, సుక్మా జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం.* | ***పార్టీ సభ్యుడు,*** *చెర్ల ప్లాటూన్, BKASR* ***డివిజను*** *ల్ కమిటీ, TSC* |  |

## V. Platoon-33 of South Sub Zonal Bureau, Dandakaranya Special Zonal Committee (DKSZC) (05 Cadres):


| Sl.No. | Name & Details | Rank | Photo |
|---|---|---|---|
| 23. | ***ఓయం మంగు @ మాస,*** *s/o late బుద్రాం, age: 34 yrs, n/o: బేచపాల్ గ్రామం, మిర్తూర్ PS, భైరాంగఢ్ డివిజన్, బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం.* | ***DVCM, ప్లాటూన్-33 కమాండర్,*** *సౌత్ సబ్ జోనల్ బ్యూరో*<br>*Underground for 18 yrs* |  |

| | | | |
|---|---|---|---|
| 24. | ***కొర్సా సుద్రు @ రాజు,*** *s/o జోగ్, age 45 yrs, n/o మురుంగా గ్రామం, గంగలూరు PS, బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం.* | ***CyPCM/DCM*** *ప్లాటూన్-33, దక్షిణ బస్తర్ DVC* *Underground for 21 yrs* |  |
| 25. | ***మడకం అడుమలు,*** *s/o బోటి, age: 35 yrs, r/o: కమలాపూర్ గ్రామం,ఊసూర్ PS, బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం.* | ***ACM & ప్లాటూన్-33 సెక్షన్ కమాండర్,*** *సౌత్ సబ్ జోనల్ బ్యూరో, DKSZC.* |  |
| 26. | ***మడకం దేవా,*** *s/o late కోసా, age: 26 yrs, n/o: దంతేశ్వరం గ్రామం, బెజ్జి PS, సుక్మా జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం.* | ***పార్టీ సభ్యుడు,*** *ప్లాటూన్-33, సౌత్ సబ్ జోనల్ బ్యూరో* |  |
| 27. | ***మునాకి అడుమే,*** *d/o late దేవా, age: 24 yrs, n/o: సుర్పాన్ పల్లి గ్రామం, జేగర్‌గుండా PS, సుక్మా జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం.* | ***పార్టీ సభ్యురాలు,*** *ప్లాటూన్-33, సౌత్ సబ్ జోనల్ బ్యూరో* |  |

## VI. South Bastar DVC of Dandakaranya Special Zonal Committee (DKSZC) (09 Cadres):

| Sl.No. | Name & Details | Rank | Photo |
|---|---|---|---|
| 28. | ***మడకం జోగ @ సూర్య,*** *s/o భీమా, age 28 yrs, n/o గొమ్మ గూడెం, పామేడ్ PS, బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం.* Underground for 13 years | ***DVCM*** *సీఎన్ఎం, దక్షిణ బస్తర్* ***డివిజను*** *ల్ కమిటీ (DVC)* |  |
| 29. | ***పూనెం సోని @ రెగ్గా,*** *d/o పునెం సుక్కు, age 21 yrs, n/o అవల్నార్, గంగలూర్, బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం.* | ***ఏరియా కమిటీ సభ్యురాలు (ACM),*** *సీఎన్ఎం, DKSZC* |  |
| 30. | ***మడవి జోగి @ రమ్య,*** *d/o హిడుమా, age 24 yrs, n/o నీలూర్గడ్డ, పామేడు PS, బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం.* | ***ఏరియా కమిటీ సభ్యురాలు (ACM),*** *Supply team, పామేడ్ AC* |  |
| 31. | ***తాటి మోటి @ శిరీష,*** *d/o మాస, age 23 yrs, n/o తోడ్కా, గంగలూర్ PS, బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం.* | ***ఏరియా కమిటీ సభ్యురాలు (ACM),*** *పామేడ్ AC* |  |
| 32. | ***మడకం భీమి @ రోజా,*** *d/o అంధా, age 20 yrs, n/o తుమల్పాడు, చింతగుప్పా, సుక్మా జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం.* | ***ఏరియా కమిటీ సభ్యురాలు (ACM),*** *పామేడ్ AC* |  |
| 33. | ***మునకి దేవే,*** *d/o చుక్కా, age: 35 yrs, r/o: కమలాపూర్ గ్రామం, ఊసూర్ PS, బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం.* | ***పార్టీ సభ్యురాలు,*** *పామేడ్ LOS* |  |
| 34. | ***పొడియం హిడుమే @ విమల,*** *d/o బామన్, age 21 yrs, n/o చింగం, ఊసూర్ PS, బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం.* | ***పార్టీ సభ్యురాలు,*** *ఊసూర్ LOS, పామేడ్ AC* |  |
| 35. | ***ఉండం దేవే,*** *d/o నందల్, age 22 yrs, n/o తెర్రం, బాసగుడ PS, బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం.* | ***పార్టీ సభ్యురాలు,*** *జెగరుగొండ AC* |  |
| 36. | ***ఉండం మాసి @ తేజ,*** *d/o సన్ను, age 19 yrs, n/o కన్నెగిడెం, గంగలూర్ PS, బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం.* | ***పార్టీ సభ్యురాలు,*** *జెగరుగొండ AC* |  |

## VII. Darbha DVC of Dandakaranya Special Zonal Committee (DKSZC) (04 Cadres):

| Sl.No. | Name & Details | Rank | Photo |
|---|---|---|---|
| 37. | ***మడవి జోగా,*** *s/o late భామి, age: 40 yrs, n/o: గియా కోర్తా గ్రామం, డోంగాపారా, నకుల్నార్ PS, దంతేవాడ జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం.* | **ACM,** *దర్భా డివిజను TD టీమ్ సభ్యుడు* |  |
| 38. | ***మడవి ఉరే @ రోషిని,*** *d/o అడుమా, age: 21 yrs, n/o: తుమ్నార్ గ్రామం, గంగాలూర్ PS, బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం.* | ***పార్టీ సభ్యురాలు,*** *దర్భా డివిజను , శ్యామ్ దాదా (SZCM) కి గార్డ్* |  |
| 39. | ***కోవాసి బుద్రా,*** *s/o పొజ్జా, age: 25 yrs, n/o: చూర్పిరాజ్ గ్రామం, చింగడ్ PS, సుక్మా జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం.* | ***పార్టీ సభ్యుడు,*** *దర్భా డివిజను , శ్యామ్ దాదా (SZCM) కి గార్డ్ & కంప్యూటర్ ఆపరేటర్* |  |
| 40. | ***మడకం సన్ని,*** *d/o late బీడా, w/o బుద్రా, age: 24 yrs, n/o: నిలం గ్రామం, కువాకొండ PS, దంతేవాడ జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం.* | ***పార్టీ సభ్యురాలు,*** *దర్భా డివిజను* |  |

## VIII. Gangaloor AC, West Bastar DVC of Dandakaranya Special Zonal Committee (DKSZC) (01 Cadres):

| Sl.No. | Name & Details | Rank | Photo |
|---|---|---|---|
| 41. | ***పోడియం పగును,*** *s/o భీమా, age: 33 yrs, n/o: గోర్నా గ్రామం, గంగలూర్ PS, బీజాపూర్ జిల్లా, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రం.* | **ACM** ***గంపూర్ మిలీషియా కమాండర్,*** *గంగాలూర్ AC, వెస్ట్ బస్తార్ DVC.* |  |

## Formation & Cadre wise Abstract

| Formation | DVCM/ CyPCM | ACM/ PPCM | PM | Total |
|---|---|---|---|---|
| PLGA Battalion | 01 | 02 | 08 | **11** |
| Komuram Bheem Asifabad-Mancherial DVC, TSC | 01 | - | 01 | **02** |
| 2nd Central Regional Command (CRC), TSC | 01 | 01 | 03 | **05** |
| Cherla Sabari AC, BK-ASR DVC, TSC | - | 02 | 02 | **04** |
| Platoon-33 of South Sub Zonal Bureau, (DKSZC) | 02 | 01 | 02 | **05** |
| South Bastar DVC (DKSZC) | 01 | 04 | 04 | **09** |
| Darbha DVC (DKSZC) | - | 01 | 03 | **04** |
| Gangaloor AC, West Bastar DVC (DKSZC) | - | 01 | - | **01** |
| **Total** | **06** | **12** | **23** | **41** |

## స్వాధీనపరిచిన ఆయుధాలు మరియు తూటాల వివరాలు:

- జన జీవన స్రవంతిలో కలిసిన పై అజ్ఞాత మావోయిస్టు కేడర్లు వివిధ కాలిబర్లకు చెందిన **ఇరవై నాలుగు (24)** ఆయుధాలు మరియు ఏడు వందల ముప్పై మూడు **(733)** తూటాలు మరియు **ఎనిమిది (08) BGL** Shells ను అప్పగించడం జరిగింది.

### Abstract of Arms & Ammunition surrendered

| Sl.No. | Weapons | Quantity | Magazine | Ammunition |
|---|---|---|---|---|
| 1. | Insas LMG | 01 | 03 | |
| 2. | 7.62 mm AK-47 Rifle | 03 | 05 | 154 |
| 3. | 7.62mm SLR Rifle | 05 | 13 | 163 |
| 4. | 5.56mm INSAS | 07 | 17 | 311 |
| 5. | BGL Gun | 01 | 00 | 07 shells |
| 6. | UBGL | 00 | 00 | 01 shell |
| 7. | .303 Rifle | 04 | 04 | 98 |
| 8. | Single shot Rifle | 01 | - | - |
| 9. | Air Guns | 02 | - | - |
| | **Total** | **24** | **42** | **733 & 08 shells** |

- పై అజ్ఞాత మావోయిస్టు కేడర్లు ఆయుధాలతో సహా జన జీవన స్రవంతిలో కలవడం వల్ల తెలంగాణ ప్రాంతంలో సిపిఐ (మావోయిస్టు) పార్టీ యొక్క కార్యకలాపాలు మరియు వారి యొక్క సాయుధ పోరాట సామర్థ్యం గణనీయంగా బలహీనపడే అవకాశం ఉంది.

## సిపిఐ (మావోయిస్టు) నుండి బయటకు రావడానికి గల కారణాలు

- **2025 అక్టోబర్ 21న తెలంగాణ రాష్ట్ర గౌరవ ముఖ్యమంత్రి శ్రీ ఎ. రేవంత్ రెడ్డి గారు అజ్ఞాతంలో ఉన్న సిపిఐ (మావోయిస్టు) సభ్యులకు "సిపిఐ (మావోయిస్టు) పార్టీని విడిచి ప్రధాన జన జీవన స్రవంతిలో చేరి, రాష్ట్ర అభివృద్ధి మరియు ప్రజల సంక్షేమ కార్యక్రమాలలో భాగస్వామ్యం కావాలి" అని ఇచ్చిన పిలుపుకు స్పందనగా, సిపిఐ (మావోయిస్టు) పార్టీ యొక్క PLGA Battalion మరియు ఇతర అజ్ఞాత సాయుధ దళాలలో పనిచేస్తున్న, పైన పేర్కొన్న నలభై ఒక్క (41) మంది సిపిఐ (మావోయిస్టు) పార్టీని విడిచి ప్రధాన జన జీవన స్రవంతిలో కలిసినారు.**

### జన జీవన స్రవంతిలో కలిసిన పై అజ్ఞాత మావోయిస్టు కేడర్లు తాము జన జీవన స్రవంతిలో కలవాలనే నిర్ణయాన్ని ఈ క్రింది కారణాల వల్ల తీసుకున్నట్లు వెల్లడించారు:

- ఈ మధ్య కాలంలో సిపిఐ (మావోయిస్టు) నాయకత్వం వారి క్షేత్ర స్థాయి క్యాడర్లను, వారి ఇష్టాయిష్టాలతో సంబంధం లేకుండా, వారికి ఏ మాత్రం పరిచయం లేని కొత్త ప్రాంతాలకు పంపిచడం జరుగుతున్నది. దీని వల్ల ఆయా ప్రాంతాల భౌగోళిక పరిస్థితులపై అవగాహన లేకపోవడంతో పాటుగా, అక్కడ స్థానిక ప్రజల మద్దతు లేకపోవడం వల్ల క్యాడర్లు ఆయా ప్రాంతాలలో సంచరించేందుకు తీవ్రమైన సమస్యలను ఎదుర్కొంటున్నారు. అంతే కాకుండా వారికి, వారి రోజువారీ అవసరాలైన నిత్యవసర వస్తువులు కూడా అందుబాటులో లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. ఈ పరిస్థితుల కారణంగా అనేక మంది క్యాడర్లు తీవ్ర అసంతృప్తికి లోనై, సిపిఐ (మావోయిస్టు) పార్టీని విడిచిపెట్టి జన జీవన స్రవంతిలోకి వచ్చి సాధారణ జీవితం గడపాలని నిర్ణయించుకుంటున్నారు.

- భద్రతా బలగాల నిరంతర ఒత్తిడి, నిత్యావసరాలు మరియు ఇతర వస్తువుల సరఫరా వ్యవస్థలో ప్రజల సహకారం లేకపోవడం, అటవీ ప్రాంతాలలో సంచరించే పరిస్థితులు తగ్గి పోతుండటం మరియు భద్రతా దళాల ఆపరేషన్‌లలో ఎదురుదెబ్బలు తగులుతుండటం.
- నాయకులు క్రింది స్థాయి కేడర్లకు చెప్పుతున్న సిద్ధాంతాలకు, ఆచరించే విధానాలకు మరియు వాస్తవ పరిస్థితులకు మధ్య పెరుగుతున్న అంతరం కారణంగా నాయకత్వంలో మరియు కేడర్లలో సిద్ధాంతపరమైన భేదాభిప్రాయాలు రావడం మరియు పార్టీ భవిష్యత్ పై నిరాశ పెరగడం.
- సిపిఐ (మావోయిస్టు) పార్టీకి చెందిన వివిధ నిర్మాణాల్లోని అంతర్గత విభేదాలు, వర్గపోరు మరియు నాయకత్వ స్థాయిలో తలెత్తుతున్న విభేదాలు.
- అజ్ఞాత జీవితంలో ఎదురవుతున్న కఠినమైన జీవన పరిస్థితులు, క్షీణిస్తున్న ఆరోగ్య పరిస్థితి మరియు కుటుంబాల నుంచి సుదీర్ఘకాలంగా దూరంగా ఉండడంతో పాటుగా సిద్ధాంతపరమైన ప్రాముఖ్యత క్రమంగా తగ్గిపోవడం.

➢ ప్రజల ఆలోచనలు అన్నియూ అభివృద్ధి మరియు శాంతి వైపు కేంద్రీకృతమై ఉన్నందున, వీరంతా వాస్తవ పరిస్థితులను సరిగా అర్థం చేసుకొని, ఒక స్పష్టమైన ఆలోచనతో ప్రభుత్వం ఇచ్చిన పిలుపుకు సానుకూలంగా స్పందించి, తీవ్రవాద మార్గాన్ని తిరస్కరించి, తమ ఆరోగ్యం, కుటుంబ జీవితం, వ్యక్తిగత గౌరవాన్ని ప్రాధాన్యంగా తీసుకొని ప్రభుత్వం అందిస్తున్న పునరావాసం మరియు సమాజంలో పునఃఏకీకరణ విధానాల ద్వారా శాంతియుతమైన, చట్టబద్ధమైన జీవనాన్ని కొనసాగించాలని జన జీవన స్రవంతిలో కలవాలని నిర్ణయించుకోవడం జరిగింది.

## పునరావాస ప్రయోజనాలు

➢ తెలంగాణ ప్రభుత్వ పునరావాస విధానానికి అనుగుణంగా:
- డివిజనల్ కమిటి సభ్యులకు (DVCM) **ఐదు లక్షలు (₹5,00,000/-)** రూపాయలు,
- ఏరియా కమిటీ సభ్యులు (ACM)కు **నాలుగు లక్షలు (₹4,00,000/-)** రూపాయలు,
- పార్టీ సభ్యుల (PM)కు **ఒక లక్ష (₹1,00,000/-)** రూపాయలు నగదు బహుమతి ప్రకటించబడింది.

➢ పైన తెలిపిన ప్రోత్సాహక నగదు బహుమతి కాకుండా, **కేంద్ర గృహ మంత్రిత్వ శాఖ (MHA)** జారీ చేసిన మార్గదర్శకాలకు అనుగుణంగా, ఒక అజ్ఞాత మావోయిస్టు కేడర్ ఆయుధాలతో సహ లొంగిపోయిన పక్షంలో, వారికి ఈ క్రింద చూపబడిన విధంగా ఆయా ఆయుధాలపై అదనపు ప్రోత్సాహక నగదు బహుమతి కూడా ఇవ్వడం జరుగుతుంది.

| LMG | AK-47 Rifle | INSAS Rifle | SLR | .303 Rifle | UGBL attachment | 12 bore/ Single shot gun |
|---|---|---|---|---|---|---|
| 5,00,000 rupees | 4,00,000 rupees | 2,00,000 rupees | 2,00,000 rupees | 1,00,000 rupees | 40,000 rupees | 30,000 rupees |

➢ ఈ రోజు **నలభై ఒక్క (41) మంది** అజ్ఞాత మావోయిస్టు కేడర్లు ఆయుధాలతో సహా జన జీవన స్రవంతిలో కలిసిన సందర్భంగా, రాష్ట్ర మరియు కేంద్ర ప్రభుత్వాల సహాయ మరియు పునరావాస విధానాల ప్రకారం వీరికి లభించే మొత్తం నగదు బహుమతి (రివార్డు) **ఒక కోటి నలభై ఆరు లక్షల ముప్పై వేల (రూ.1,46,30,000/-) రూపాయలను** ఇవ్వడం జరుగుతుంది. ఇట్టి డబ్బులను వీరు తమకు అవసరమైన డాక్యుమెంటేషన్ పూర్తి చేసి, బ్యాంకు ఖాతాలు తెరిచిన అనంతరం, డిమాండ్ డ్రాఫ్టులు/చెక్కుల ద్వారా వీరికి అందజేయబడుతుంది.

➢ ఈ రోజు జన జీవన స్రవంతిలో కలిసిన పై **నలభై ఒక్క (41) మంది కేడర్లకు** ఒక్కొక్కరికి **25,000 రూపాయల** చొప్పున మధ్యంతర సహాయం ఈ రోజు అందించబడుతున్నది. పైన తెలిపిన రివార్డు డబ్బులు కాకుండా, వీరందరికి తెలంగాణ రాష్ట్ర లొంగుబాటు మరియు పునరావాసం విధానానికి అనుగుణంగా అదనపు ప్రయోజనాలు కూడా అందజేయబడతాయి.

➢ తెలంగాణ రాష్ట్ర లొంగుబాటు మరియు పునరావాస విధానంలో భాగంగా వీరందరికి లభించాల్సిన అన్ని ప్రయోజనాలను సమయానికి అందజేయడానికి తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ కట్టుబడి ఉందని మరోసారి స్పష్టం చేయడం జరుగుతున్నది. దీని ద్వారా వీరు తమ భవిష్యత్ జీవితాన్ని గౌరవప్రదంగా మరియు సురక్షితంగా గడిపే అవకాశం పొందగలుగుతారు.

## వ్యూహాత్మక నేపథ్యం మరియు దాని ప్రభావం

- ఒక్క **2025** సంవత్సరంలోనే మొత్తం **509 మంది సిపిఐ (మావోయిస్టు) UG కేడర్లు**, వీరిలో ఇద్దరు **(02)** కేంద్ర కమిటీ సభ్యులు (CCM), పదకొండు **(11)** మంది రాష్ట్ర కమిటీ సభ్యులు (SCMs), ముగ్గురు **(03)** డివిజనల్ కమిటీ కార్యదర్శులు (DVCS), పదిహేడు **(17)** మంది డివిజనల్ కమిటీ సభ్యులు (DVCMs), మరియు యాభై ఏడు **(57)** మంది ఏరియా కమిటీ సభ్యులు (ACMs) సాయుధ పోరాటాన్ని వీడి తమ, తమ కుటుంబాలతో కలిసి శాంతియుత జీవితం గడపాలని నిర్ణయించుకొని తెలంగాణ పోలీసుల ముందు లొంగిపోవడం జరిగింది. ఇది సిపిఐ (మావోయిస్టు) పార్టీ క్రమంగా క్షీణిస్తున్నదనే విషయాన్ని స్పష్టంగా తెలియపరుస్తుంది.
- ఇప్పటికి, ఇంకా తెలంగాణకు చెందిన మొత్తం 54 మంది సీపీఐ (మావోయిస్టు) పార్టీలో అజ్ఞాతంలో ఉండి వివిధ స్థాయిలలో పని చేస్తున్నారు. వారిలో:

| CCMs | SCMs | DVCS/DVCMs | ACS/ACMs | PMs | Total |
|---|---|---|---|---|---|
| 05 | 08 | 13 | 16 | 12 | 54 |

- ఇట్టి **యాభై నాలుగు (54) మందిలో** ప్రస్తుతం కేవలం **ఇద్దరు (02) రాష్ట్ర కమిటీ సభ్యులు (SCMs)** మరియు **నలుగురు (04) ఏరియా కమిటీ కార్యదర్శులు / ఏరియా కమిటీ సభ్యులు (ACS/ACMs)** మాత్రమే తెలంగాణ రాష్ట్ర కమిటీలో పని చేస్తున్నారు. మిగిలిన **నలభై ఎనిమిది (48) మంది** ఛత్తీస్‌గఢ్ సహా ఇతర రాష్ట్రాల్లో మావోయిస్టు పార్టీలో పని చేస్తున్నారు.
- సిపిఐ (మావోయిస్టు) కేంద్ర కమిటీకి చెందిన మొత్తం **ఏడుగురు (07) సభ్యుల్లో ఐదుగురు (05) తెలంగాణకు** చెందినవారే కావడంతో మావోయిస్టు పార్టీ నాయకత్వంలో తెలంగాణ రాష్ట్రం కీలక స్థానాన్ని కలిగి ఉన్నదని స్పష్టమవుతున్నది.

## సిపిఐ (మావోయిస్టు) సంస్థ యొక్క సంస్థాగత పతనం-కారణాలు

- క్రింది కారణాల వల్ల సిపిఐ (మావోయిస్టు) పార్టీ యొక్క ఉనికి రోజు రోజుకు తీవ్రంగా క్షీణిస్తున్నది:
  - భద్రతా బలగాల నిరంతరంగా చేపడుతున్న మావోయిస్టు వ్యతిరేక కార్యకలాపాల వల్ల మావోయిస్టుల యొక్క నెట్‌వర్క్‌లు మరియు నిత్యావసరాలు, ఇతర వస్తువుల సరఫరా వ్యవస్థలు భారీగా దెబ్బ తినడం.
  - మావోయిస్టుల యొక్క పటిష్టమైన స్థావరాలు, మరియు వారికి మద్దతు ఇచ్చేవాళ్లు క్రమంగా తగ్గిపోవడం మరియు వారికి బలంగా ఉండే ప్రాంతాలలో కూడా స్వేచ్ఛగా తిరిగే అవకాశాలు రోజు రోజుకు సన్నగిల్లడం.
  - అన్నీ స్థాయిలలోని కేడర్లకు మావోయిస్టు పార్టీ సిద్ధాంతాలపై నమ్మకం క్రమేణా తగ్గిపోవడం.
  - అంతర్గత సంఘర్షణలు, పరస్పర అపనమ్మకం మరియు నాయకత్వంలో సిద్ధాంతపరంగా, ఆచరణపరంగా స్పష్టమైన చీలికలు రావడం.
- పై పరిస్థితుల కారణంగా మావోయిస్టు పార్టీలో కీలక స్థానాలలో పని చేస్తున్న నాయకులతో సహా అనేక మంది అజ్ఞాత మావోయిస్టు కేడర్లు సాయుధ పోరాటంతో ఉన్న తమ అనుబంధాన్ని కొనసాగించాలా వద్దా అని పునరాలోచించుకోవడంతో పాటుగా, శాంతియుతమైన మరియు గౌరవప్రదమైన జీవనాన్ని గడపాలని నిర్ణయించుకొని జన జీవన స్రవంతిలో కలిసేందుకు మొగ్గుచూపుతున్నారు.

## విజ్ఞప్తి మరియు ముగింపు సందేశం

- CPI (మావోయిస్టు) నాయకత్వం తమ అజ్ఞాత సాయుధ దళాలలో పని చేసే క్షేత్ర స్థాయి కేడర్లను భారత ప్రభుత్వం CPI (మావోయిస్టు) సమస్యను నిర్మూలించడానికి నిర్ణయించిన గడువు అయిన 2026, మార్చి 31 వరకు, ఛత్తీస్‌గఢ్ రాష్ట్రాన్ని విడిచిపెట్టి ఇతర ప్రాంతాలకు వేర్వేరుగా వెళ్లి, అట్టి ప్రాంతాల్లో సంచరిస్తూ మనుగడ కొనసాగించాలని ఆదేశించింది. 2026, మార్చి 31 తర్వాత భద్రతా దళాల యొక్క ఆపరేషన్లు తగ్గుముఖం పడుతాయని, ఆ తరువాత క్షేత్ర స్థాయిలో పనిచేసే మావోయిస్టు కేడర్ల అందరు మళ్లీ తమ, తమ పూర్వ ప్రాంతాలలో సాయుధ దళాలలో వారి కార్యకలాపాలను పునఃప్రారంభించగలరని నాయకత్వం కేడర్లకు తెలియచేస్తూ, వారందరిని తప్పుదారి పట్టించడం జరుగుతున్నది.

- ఈ వ్యూహంలో భాగంగా, CPI (మావోయిస్టు) నాయకత్వం క్షేత్ర స్థాయిలో పని చేసే కేడర్లను, వారి ఇష్టాయిష్టాలకు సంబంధం లేకుండానే, వారికి ఏ మాత్రం పరిచయం లేని మరియు సుదూర ప్రాంతాలకు పంపిస్తున్నది. అంతే కాకుండా వీరంతా, వారికి ఏ మాత్రం ప్రాథమిక భౌగోళిక పరిజ్ఞానం గానీ, స్థానిక ప్రజల మద్దతు గానీ లేని ప్రాంతాలకు పంపబడుతున్నారు. దీని ఫలితంగా వారికి, ఆయా ప్రాంతాలలో సంచరించి, వారి మనుగడ కొనసాగించేందుకు, తీవ్రమైన ఇబ్బందులు ఏర్పడడమే కాకుండా, వారి యొక్క రోజువారీ అవసరాలకు సంబంధించిన మౌలిక వస్తువుల కొరతతో సహా, ఇతర లాజిస్టిక్ సమస్యలు తీవ్రంగా తలెత్తుతున్నాయి. ఇటువంటి పరిస్థితుల మూలంగా, కేడర్లు తీవ్రమైన ఇబ్బందులకు గురవడమే కాకుండా వారిలో CPI (మావోయిస్టు) పైన అసంతృప్తి వచ్చి కలిగించి, వారిలో చాలామంది CPI (మావోయిస్టు) పార్టీని వదిలి పెట్టి జన జీవన స్రవంతిలో కలిసి పోయేలా ప్రేరేపిస్తున్నాయి.
- ఈ నేపథ్యంలో, సిపిఐ (మావోయిస్టు) నాయకత్వం తీసుకుంటున్న ఈ విధమైన తప్పుదారి పట్టించే నిర్ణయాలను సిపిఐ (మావోయిస్టు) క్యాడర్లు వ్యతిరేకించి, అక్రమ ఆయుధాలను వదిలిపెట్టి జన జీవన స్రవంతిలో కలిసి, తెలంగాణ రాష్ట్రంలో లొంగుబాటు మరియు పునరావాస విధానం కింద తెలంగాణ ప్రభుత్వం అందిస్తున్న సహాయ, సహకారంతో శాంతియుతంగా, గౌరవప్రదంగా జీవించాలంటూ తెలంగాణ రాష్ట్ర డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ అజ్ఞాతంలో ఉన్న సిపిఐ (మావోయిస్టు) క్యాడర్లకు అందరికీ విజ్ఞప్తి చేస్తున్నారు.
- పై అంశాలన్నిటిని పరిగణలోకి తీసుకుంటూ, ఇటీవల గౌరవ **తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి గారు** అజ్ఞాతంలో ఉన్న సిపిఐ (మావోయిస్టు) లకు ఇచ్చిన పిలుపును తెలంగాణ రాష్ట్ర పోలీసు డైరెక్టర్ జనరల్ (DGP) గారు మరొక్కసారి పునరుద్ఘాటిస్తూ, తెలంగాణకు చెందిన మిగిలిన అజ్ఞాత సిపిఐ (మావోయిస్టు) కేడర్లు, హింసను విడిచిపెట్టి, ప్రధాన జన జీవన స్రవంతిలో చేరి, తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి మరియు పురోగతిలో భాగస్వాములు కావాలని పిలుపునివ్వడం జరిగింది.
- అజ్ఞాత మావోయిస్టు కేడర్లకు తెలంగాణ పోలీసులు ఇస్తున్న **"పోరు వద్దు!! – ఊరు ముద్దు!!"** అనే పిలుపును మరోసారి పునరుద్ఘాటించడం జరుగుతున్నది.
- తెలంగాణ రాష్ట్ర పోలీసు శాఖ తరపున, డైరెక్టర్ జనరల్ ఆఫ్ పోలీస్ (DGP) గారు మరోసారి తెలంగాణకు చెందిన అజ్ఞాత మావోయిస్టు కేడర్లందరిని, వారు తమ స్వగ్రామాలకు తిరిగి వచ్చి, మళ్ళీ తమ కుటుంబాలతో కలసి, ప్రధాన జన జీవన స్రవంతిలో భాగమవ్వాలని కోరారు. అలాగే, వారు అందరూ తెలంగాణ రాష్ట్ర అభివృద్ధి మరియు పురోగతి కొరకు నిర్మాణాత్మకంగా సహకరించాలని పిలుపునిచ్చారు.

**ఆయుధాలను మరియు అజ్ఞాతాన్ని వీడండి!! - జనజీవన స్రవంతిలో కలవండి!!**

**"మీ ఊరికి తిరిగి రండి! – అజ్ఞాత మావోయిస్టులకు తెలంగాణ పోలీసుల హృదయపూర్వక ఆహ్వానం!!"**

*** * * ***